బీఆర్ఎస్‌తోనే సంక్షేమం

- సీఎం కేసీఆర్‌తోనే ప్రజా సంక్షేమం
- ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి మాణిక్‌రావు
- బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు



జహీరాబాద్‌లోని టీఎస్ఐడీసీ చైర్మన్ తన్వీర్ స్వగృహంలో బీఆర్ఎస్‌లో చేరిన హద్నూర్‌కు చెందిన కాంగ్రెస్ నాయకులు

జహీరాబాద్, నవంబర్ 6 : బీఆర్ఎస్ సకల జనుల సంక్షేమానికి మంచి మ్యానిఫెస్టో ప్రకటించిందని, ఎన్నికల్లో కారు గుర్తుకు భారీ ఓట్లు వేసి గెలిపించాలని ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జహీరాబాద్ అభ్యర్థి కొనింటి మాణిక్‌రావు తెలిపారు. సోమవారం జహీరాబాద్‌లోని టీఎస్ఐడీసీ చైర్మన్ తన్వీర్ స్వగృహంలో న్యాల్‌కల్ మండలంలోని హద్నూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే మాణిక్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ, అభివృద్ధి పథకాలు అందించేందుకు సీఎం కేసీఆర్ నిధులు మంజూరు చేశారన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏమీ చేసిందని?, ఎందుకు ప్రజా సంక్షేమానికి నిధులు మంజూరు చేయలేదని? ప్రశ్నించారు. ఎన్నికల్లో కారు గుర్తుకు ఓట్లు వేయాలన్నారు. మూడోసారి కేసీఆర్ సీఎం కావడం ఖాయమన్నారు. హద్నూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు చెప్పుల సురేందర్, ఖలీల్ చౌదరి, నావిద్ చౌదరి, మస్తాన్‌తోపాటు పలువురు బీఆర్ఎస్‌లో చేరారు. సమావేశంలో ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నరోత్తం, టీఎస్ఐడీసీ చైర్మన్ తన్వీర్, డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, బీఆర్ఎస్ న్యాల్‌కల్ మండలాధ్యక్షుడు రవీందర్, నేతలు దేశెట్టి, రాజుకుమార్, ప్రవీణ్‌కుమార్, షబ్బీర్ ఖాన్, సలీం, సంగారెడ్డి, బక్కారెడ్డి, మహేశ్, స్వామిదాస్ పాల్గొన్నారు.

సంగారెడ్డి జిల్లాలో

మూడోరోజు 11 నామినేషన్లు

సంగారెడ్డి నవంబర్ 6(నమస్తే తెలంగాణ)/ సంగారెడ్డి/ నారాయణఖేడ్/ జహీరాబాద్/ పటాన్‌చెరు, నవంబర్ 6 : సంగారెడ్డి జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లో సోమవారం 11 మంది 13 సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. సంగారెడ్డి నియోజకవర్గానికి ముగ్గురు నామినేషన్లు వేశారు. ఇండియా ప్రజాబంధు పార్టీ నుంచి తోట నర్సింహులు, తెలంగాణ ప్రజాశక్తి పార్టీ నుంచి డి.వెంకటేశం, స్వతంత్ర అభ్యర్థిగా టి.పృథ్వీరాజ్ నామినేషన్లు వేశారు. పటాన్‌చెరు నియోజకవర్గంలో ఐదుగురు నామినేషన్లు వేశారు. తెలంగాణ ప్రజాశక్తి పార్టీ నుంచి బాలాజీ బస్వరాజ్, అలయన్స్ ఆఫ్ డెమోక్రసీ రిఫార్మ్స్ పార్టీ నుంచి శ్రీశైలంయాదవ్, స్వతంత్ర అభ్యర్థులుగా ఎం.శ్రీశైలం యాదవ్, కె.కాత్యాయని, జి.సత్యనారాయణ నామినేషన్లు దాఖలు చేశారు. నారాయణఖేడ్ నియోజకవర్గంలో బహుజన ముక్తి పార్టీ నుంచి ఆర్.ప్రకాశ్ నామినేషన్ వేశారు. అందోలు నియోజకవర్గంలో బీజేపీ నుంచి పల్లె బాబూమోహన్ నామినేషన్ వేశారు. బాబూమోహన్ తరపున ఆయన మద్దతుదారులు రిటర్నింగ్ ఆఫీసర్‌కు నామినేషన్ పత్రాలు అందజేశారు. జహీరాబాద్ నియోజకవర్గంలో స్వతంత్ర అభ్యర్థిగా ప్రవీన్‌కుమార్ నామినేషన్ వేశారు.

pnb Together for the better | Oriental United
పంజాబ నేషనల్ బేంక్ | పంజాబ్ నేషనల్ బ్యాంక్

సర్కిల్ SASTRA, సర్కిల్ కార్యాలయం- సికింద్రాబాద్, రెండవ అంతస్తు, మహర్షి హౌస్, రోడ్ నెం. 3, బంజారా హిల్స్, హైదరాబాద్-500 034.
[ఫోన్ నెం. 040-23147032, 23147052], [ఇ-మెయిల్: cs8313@pnb.co.in]

స్థిరాస్తుల అమ్మకం కోసం అమ్మకం ప్రకటన

సెక్యూరిటి ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)కు నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటి ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కోసం ఇ-వేలం అమ్మకం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/ చార్జ్ చేసిన, బ్యాంక్ యొక్క అధీకృత అధికారి/ సెక్యూర్డ్ క్రెడిటార్‌చే **నిర్మాణాత్మక / భౌతిక/ లాంఛనప్రాయ స్వాధీనం** చేసుకున్న, దిగువ తెలిపిన స్థిరాస్తి సంబంధిత రుణగ్రహీత(లు) మరియు హామీదారుల నుండి సెక్యూర్డ్ క్రెడిటార్/ బ్యాంక్‌కు బకాయివున్న మొత్తాలను రాబట్టుకొనుటకు ఇందులో దిగువ వివరించిన పట్టికలో తెలిపిన తేదీన **"ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా మరియు అక్కడ ఏమున్నదో అదే"** పద్ధతిన విక్రయించబడుతుందని ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది. రిజర్వు ధర మరియు బయానాను సంబంధిత ఆస్తులకు ఎదురుగా దిగువ పట్టికలో తెలుపబడినవి.

క్ర. సం.	శాఖ పేరు / ఖాతా పేరు / రుణగ్రహీత/హామీదారుల పేరు & చిరునామా	తనఖా పెట్టిన స్థిరాస్తుల వివరణ/ యజమాని పేరు (ఆస్తి/ఆస్తుల తనఖాదారులు)	A. SARFESI చట్టం 2002లో సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీస్ తేది. B. బకాయి మొత్తం. C. SARFESI చట్టం 2002లో సెక్షన్ 13(4) క్రింద స్వాధీనత తేది. D. స్వాధీనత స్వభావం లాంఛనప్రాయ /భౌతిక/నిర్మాణాత్మక	A. రిజర్వు ధర B. బయానా C. బిడ్ పెంపుదల మొత్తం	ఇ-వేలం తేది/ సమయం	సెక్యూర్డ్ క్రెడిటార్లకు తెలిసిన తాకట్టు రుణభారాల వివరాలు
1	సంగారెడ్డి (SOI ID: 658700) రుణగ్రహీత: శ్రీమతి కోహిర్ వనిత, ఇం.నం. 1-1, కంది గ్రామం, సంగారెడ్డి జిల్లా, మెదక్ - 502285	SRO సంగారెడ్డి, సంగారెడ్డి మండలం, పోతిరెడ్డిపల్లి గ్రామం మరియు G.Pవద్ద గల సర్వే నం. 155/22/1లోని ఒక్కొక్క ప్లాట్ విస్తీర్ణం 295.55 చ.గజాలు, మొత్తం విస్తీర్ణం 886.65 చ.గజాలు లేదా 741.23 చ.మీటర్లు, నం. 2,3 మరియు 4 కలిగిన ఖాళీ ప్లాట్లు మొత్తం. **సరిహద్దులు: తూర్పు:** శిల్పా మోహన్ రెడ్డి ప్లాట్లు, **పడమర:** 40'వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** 30' రోడ్, **దక్షిణం:** 20' రోడ్. **ఆస్తి శ్రీమతి కోహిర్ వనిత భర్త Sh. కె. రామకృష్ణా రెడ్డి పేరున కలదు.**	A) 16.11.2022 B) రూ. 55,84,958.39 వర్తించే విధంగా దానిపై భవిష్యత్ వడ్డీ + చార్జీలు మొ॥వి C) 24.01.2023 D) లాంఛనప్రాయం	A. రూ. 1,73,95,250*/- B. రూ. 17,39,600/- C. రూ. 1,00,000/-	01.12.2023 ఉ. 11.00 గం. నుండి సా 4.00 గం. *ఒక నాచ్ (Notch) అధికం నుండి బిడ్డింగ్ ప్రారంభమగును	అధీకృత అధికారి అటువంటి సమాచారం కలిగి వుండలేదు. అయితే, బిడ్డర్లు బిడ్డింగ్‌కు ముందు తమ స్వంత విచారణలు జరుపుకోగలరని సూచించడమైనది.
2	సంగారెడ్డి (SOI ID: 658700) రుణగ్రహీత & తనఖాదారు : శ్రీ గౌడి ప్రసాద్, ఇం.నం. 6-3-11/1/D, రాఘవేంద్ర నగర్ కాలనీ, సదాశివపేట, మెదక్ - 502291	సంగారెడ్డి జిల్లా, సదాశివ పేట మున్సిపల్ లిమిట్స్ పరిధిలో రాఘవేంద్రనగర్ కాలనీ, బ్లాక్ నం.3, వార్డ్ నం.6, సదాశివపేట వద్ద గల ప్లాట్ నం.2, సర్వే నం. 491/1/3లో నం. 6-3-11/1/D, కలిగిన ఇల్లు యావత్తు మరియు **సరిహద్దులు: ఉత్తరం :** 10అ. వెడల్పు రోడ్, **దక్షిణం:** ఖాళీ ప్లాట్ నం.3, **తూర్పు:** 15' వెడల్పు రోడ్, **పడమర:** ప్రభుత్వ కాలువ. **ఆస్తి యాజమాని: Sh. గౌడి ప్రసాద్, తండ్రి మల్లేశం**	A) 16.01.2019 B) రూ. 48,85,248.51 పై + వర్తించే విధంగా దానిపై భవిష్యత్ వడ్డీ + చార్జీలు మొ॥వి C) 09.09.2022 D) లాంఛనప్రాయం	A. రూ. 40,40,000*/- B. రూ. 4,04,000/- C. రూ. 50,000/- *ఒక నాచ్ (Notch) అధికం నుండి బిడ్డింగ్ ప్రారంభమగును	19.12.2023 ఉ. 11.00 గం. నుండి సా 4.00 గం. *ఒక నాచ్ (Notch) అధికం నుండి బిడ్డింగ్ ప్రారంభమగును	సదరు ప్లాట్‌కు సంబంధించి అధీకృత అధికారి అటువంటి సమాచారం కలిగి వుండలేదు. అయితే, బిడ్డర్లు బిడ్డింగ్‌కు ముందు తమ స్వంత విచారణలు జరుపుకోగలరని సూచించడమైనది.
3	సంగారెడ్డి (SOI ID: 658700) రుణగ్రహీత: శ్రీమతి కె. రామకృష్ణారెడ్డి, సహ-రుణగ్రహీత: శ్రీమతి కె. వనిత, ఇం.నం. 1-1, కంది గ్రామం, సంగారెడ్డి జిల్లా, మెదక్-502285	రిజిస్ట్రేషన్ సబ్-జిల్లా సంగారెడ్డి, రిజిస్ట్రేషన్ జిల్లా సంగారెడ్డి ZPP మెదక్ ఎట్ సంగారెడ్డి, MPP కంది, తెలంగాణ, సంగారెడ్డి జిల్లాలో కంది మండలం, గ్రామం మరియు G.P. వద్ద గల దానితో జతపరచిత ప్లాన్‌లో చూపిన ప్రకారం బేస్‌మెంట్ లెవెల్ 1800 చ.అడుగుల ప్లింత్ ఏరియాతో 266.66 చ.గజాలు లేదా 222.92 చ.మీటర్లు (533.33 చ.గజాలు లేదా 445.82 చ.మీటర్ల మొత్తంలో) విస్తీర్ణం ఏరియా, నం. 1-1 కలిగిన నివాస ఇల్లు యావత్తు మరియు **సరిహద్దులు: ఉత్తరం:** రోడ్, **దక్షిణం:** చంద్రారెడ్డి ఇల్లు, **తూర్పు:** కె. నరసింహారెడ్డి ఇంటి నం. 1-1/పార్ట్, **పడమర:** కె. నరసింహారెడ్డి & కె.మాధవ రెడ్డి ఖాళీ స్థలం. **శ్రీ కోహిర్ రామకృష్ణారెడ్డి, తండ్రి కె. నరసింహారెడ్డి పేరున ఆస్తి కలదు.**	A) 06.03.2023 B) రూ. 1,00,25,849.99పై + వర్తించు విధంగా దానిపై భవిష్యత్ వడ్డీ + చార్జీలు మొ॥వి C) 11.05.2023 D) లాంఛనప్రాయం	A) రూ. 1,29,66,750/-* B) రూ. 12,96,700/- C) రూ. 1,00,000/- *ఒక నాచ్ (Notch) అధికం నుండి బిడ్డింగ్ ప్రారంభమగును	19.12.2023 ఉ. 11.00 గం. నుండి సా 4.00 గం. *ఒక నాచ్ (Notch) అధికం నుండి బిడ్డింగ్ ప్రారంభమగును	సదరు ప్లాట్‌కు సంబంధించి అధీకృత అధికారి అటువంటి సమాచారం కలిగి వుండలేదు. అయితే, బిడ్డర్లు బిడ్డింగ్‌కు ముందు తమ స్వంత విచారణలు జరుపుకోగలరని సూచించడమైనది.
4	సంగారెడ్డి శాఖ (SOL ID-658700) శ్రీ శివ్ శంకర్ చప్పే, ఇం.నెం. 5-2-51, సాయికృప నగర్, సంగారెడ్డి-502001. లేట్ శ్రీమతి శేరి అరుణ (న్యాయ వారసులు ద్వారా ప్రాతినిధ్యం వహించబడుతున్నారు), ఇ.నం. 5-2-51, సాయికృప నగర్, సంగారెడ్డి-502001	**లేట్ శ్రీమతి శేరి అరుణ** పేరున గల రిజిస్ట్రేషన్ సబ్-జిల్లా, సదాశివ్‌పేట్, రిజిస్ట్రేషన్ జిల్లా మెదక్ ఎట్ సంగారెడ్డి, T.S., సంగారెడ్డి జిల్లా, కొండాపూర్ మండలం, న్యూ మల్కాపూర్ గ్రా & G.P., శ్రీకృష్ణ బంకెట్ హాల్ వద్ద గల RCCతో కవర్ చేయబడిన రూఫ్, 1400 చ.అడుగుల ప్లింత్ ఏరియాతో గ్రౌండ్, 1400 చ.అడుగుల ప్లింత్ ఏరియాతో 1వ అంతస్తు మరియు 625 చ.అడుగుల ప్లింత్ ఏరియాతో 2వ అంతస్తు, సర్వే నం. 156/Aలో 157.16 చ.గజాలు లేదా 131.40 చ.మీటర్ల విస్తీర్ణం, ప్లాట్ నం. 3 పై నివాస ఇల్లు మరియు **సరిహద్దులు: ఉత్తరం:** ప్లాట్ నెం. 1, **దక్షిణం:** 30' వెడల్పు రోడ్డు, **తూర్పు:** ప్లాట్ నెం. 2, **పశ్చిమం:** 30' వెడల్పు రోడ్డు.	A) 07.06.2021 B) రూ. 45,32,911 + దానిపై భవిష్యత్ వడ్డీ + చార్జీలు మొ॥వి C) 08.10.2021 D) లాంఛనప్రాయం	A. రూ. 85,32,300 */- B. రూ. 8,53300/- C. రూ. 50,000/- *ఒక నాచ్ (Notch) అధికం నుండి బిడ్డింగ్ ప్రారంభమగును	08.12.2023 ఉ॥ 11.00 గం. నుండి సా॥ 04.00 గం.వరకు *ఒక నాచ్ (Notch) అధికం నుండి బిడ్డింగ్ ప్రారంభమగును	అధీకృత అధికారి అటువంటి సమాచారం కలిగి వుండలేదు. అయితే, బిడ్డర్లు బిడ్డింగ్‌కు ముందు తమ స్వంత విచారణలు జరుపుకోగలరని సూచించడమైనది.

ఇ-వేలం నియమ నిబంధనలు

అమ్మకం సెక్యూరిటి ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, **2002**లోని నిర్దేశిత నియమ నిబంధనలకు మరియు దిగువ ఇచ్చిన తదుపరి నిబంధనలకు లోబడి ఉంటుంది.

1. ఆస్తులు **"ఎక్కడ ఎలా వున్నవి అక్కడ అలా మరియు అక్కడ ఏమున్నదో అదే పద్ధతిన** విక్రయించబడతాయి.
2. పైన ఇందులో షెడ్యూల్‌లో నిర్దిష్టపరిచిన సెక్యూర్డ్ అసెట్ల వివరాలు అధీకృత అధికారి ఉత్తమ సమాచారం మేరకు తెలుపబడినవి. కానీ అధీకృత అధికారి ఈ ప్రకటనలో ఏదేని తప్పు, తప్పుడు నివేదిక లేదా వదిలివేయడానికి సంబంధించి జవాబుదారికారు.
3. అమ్మకం **01.12.2023, 08.12.2023 మరియు 19.12.2023**న వెబ్‌సైట్ **http://www.mstcecommerce.com** వద్ద ఏర్పాటు చేసిన ఇ-వేలం ప్లాట్ ఫారం ద్వారా దిగువ సంతకందారుచే నిర్వహించబడును.
4. అమ్మకం సవివర నియమ నిబంధనలకు **www.pnbindia.in, www.mstcecommerce.com** లను చూడండి.

తేది: **07.11.2023**, ప్రదేశం: హైదరాబాద్ — అధీకృత అధికారి, పంజాబ్ నేషనల్ బ్యాంక్, సెక్యూర్డ్ క్రెడిటార్

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్), రూల్స్ 2002లోని రూల్ 8(6), రూల్ 9(1) నిబంధనల క్రింద 15/30 రోజుల అమ్మకం ప్రకటన

అక్రమంగా తరలిస్తున్న

నల్లబెల్లం పట్టివేత

- 400 బస్తాల నల్లబెల్లం స్వాధీనం
- ఎక్సైజ్ సీఐ అశోక్‌కుమార్

డీసీఎం వాహనాన్ని, డ్రైవర్‌ను ఆదుపులోకి తీసుకున్న ఎక్సైజ్ సీఐ అశోక్‌కుమార్

జహీరాబాద్, నవంబర్ 6 : మహారాష్ట్ర నుంచి హైదరాబాద్‌కు అక్రమంగా తరలిస్తున్న నల్లబెల్లం, పటికను స్వాధీనం చేసుకున్నట్లు జహీరాబాద్ ఎక్సైజ్ సీఐ అశోక్‌కుమార్ తెలిపారు. సీఐ తెలిపిన వివరాలు.. జహీరాబాద్ పట్టణ సమీపంలోని బైపాస్ రోడ్డులో వాహనాల తనిఖీ చేస్తుండగా మహారాష్ట్రలోని లాతూర్ నుంచి నల్ల బెల్లం, పటికను అక్రమంగా హైదరాబాద్‌కు డీసీఎం వ్యాన్‌లో తరలిస్తున్నారు. నల్లబెల్లాన్ని పొడరుగా మార్చి, బస్తాల్లో తలిస్తున్నట్లు తెలిపారు. నల్లబెల్లం విలువ రూ. 12లక్షలు ఉంటుందన్నారు. నల్ల బెల్లాన్ని పొడరు చేసి ఒక బస్తాలో 30 కిలోల చొప్పున 400 బస్తాల్లో తరలిస్తున్నారు. దీంతోపాటు 10 కిల్లోల పటికను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. డీసీఎం డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నామన్నారు. ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు వాహనాల తనిఖీలు చేస్తున్నట్లు తెలిపారు. తనిఖీల్లో ఎస్సైలు రమేశ్, గిరి అంజయ్య, విశ్వనాథ్, హెడ్ కానిస్టేబుళ్లు యాదయ్య, హలీం, ప్రభు, కానిస్టేబుళ్లు శంకర్‌నాయక్, గోపాల్ ఉన్నారు.

సుస్థిర జీవనవిధానంపై వర్క్‌షాప్

కంపోస్ట్ చేసే విధానంపై అవగాహన కల్పిస్తున్న జాతీయ హరిత దళం ప్రతినిధులు

సంగారెడ్డి కలెక్టరేట్, నవంబర్ 6 : సుస్థిర జీవనవిధానంపై ఒకరోజు వర్క్‌షాప్ సోమవారం జాతీయ హరిత దళం ఆధ్వర్యంలో పట్టణంలోని శాంతినగర్ సెయింట్ ఆంథోనీస్ డిగ్రీ కళాశాలలో నిర్వహించారు. వర్క్‌షాప్‌కు జిల్లాలోని 50 పాఠశాలల నుంచి 150 మంది విద్యార్థులు, 50 మంది ఉపాధ్యాయులు హాజరయ్యారు. రాష్ట్ర ప్రాజెక్టు అధికారి రాధిక మాట్లాడుతూ సుస్థిర జీవన విధానంపై అవగాహన పెంచుకోవాలని, లేకుంటే భవిష్యత్‌లో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ముఖ్యంగా సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్‌పై శ్రమించాలని సూచించారు. వివిధ రకాల కాలుష్యాలు, వాటి ద్వారా కలిగే అనర్థాలను రిసోర్స్‌పర్సన్లు మేజర్ శివకిరణ్, పద్మ, వెంకటేశం వివరించారు. ఇంట్లో చెత్తను దాదాపు 90 శాతం కంపోస్టింగ్ చేసుకోవచ్చని డెమో ప్రదర్శించారు. సింగిల్ యూస్డ్ ప్లాస్టిక్‌తో కలిగే అనర్థాలు, వాటికి బదులుగా వాడే ప్రత్యామ్నాయాలు వివరించారు. వర్క్‌షాప్‌లో ఎన్‌జీసీ ప్రాజెక్టు అధికారి విద్యాసాగార్, జిల్లా సమన్వయ కర్త మాధవరెడ్డి పాల్గొన్నారు.